నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
20 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## అప్పులే అతని తలరాత

- ఆదుకోని సీసీఆర్ కార్డులు
- కన్నీటి పర్యంతమవుతున్న కౌలు రైతులు
- సన్నగిల్లుతున్న లక్ష్యాలు
- పంటల బీమాను బహుళ ప్రయోజనంగా విస్తరించాలి
- తల్లడిల్లుతున్న కౌలు రైతులు

# కౌలు రైతుల కన్నీటి వ్యధ..!



రైతులకు వ్యవసాయం మోయలేని భారమైపోయింది. అందులోనూ సొంత భూమి లేని వారి కష్టాలు చెప్పనలవి కాదు. వాళ్లకు భూమి కౌలు అదనపు భారం. కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సీసీఆర్(క్రాప్ కల్టివేటర్ రైట్) కార్డులు ఇస్తోంది. కానీ రైతుల సంక్షోభాన్ని ఈ కార్డులు ఏమాత్రం పరిష్కరించడం లేదు. కూటమి ప్రభుత్వం దీనిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. జిల్లాలో లక్ష మందికి పైగా కౌలు రైతులు ఉండగా ప్రభుత్వం కార్డులు ఇవ్వాలనుకున్న లక్ష్యమే చాలా తక్కువగా ఉంది. అవి కూడా సక్రమంగా ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి...

మిగతా 3లో

## మార్చి నెలాఖరుకు హౌసింగ్ లేఅవుట్ ఇళ్లను పూర్తి చేయాలి

**గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశం**

**నిత్యం అధికారులు పర్యవేక్షించాలి**

**పేరేచర్ల హౌసింగ్ అవుట్లలో మంత్రి, పలువురు ఎమ్మెల్యేలు పరిశీలన**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో హౌసింగ్ లే అవుట్లలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత నాణ్యతతో మార్చి 2025 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని లక్ష్యాలను నిర్దేశించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. గురువారం సాయంత్రం పేరేచర్ల హౌసింగ్ లే అవుట్ లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్,

మిగతా 3లో..



## ట్రెండ్ కు తగ్గట్టు నేతన్నలకు శిక్షణ..





- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత
- మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన మంగళగిరి వీవర్ శాలతో వందలాది మందికి లబ్ధి
- చేనేతల అభివృద్ధికి కట్టుబడిన ఉన్న సీఎం చంద్రబాబు
- త్వరలో విజయవాడ తరహా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు
- ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుతో చేనేతలకు పూర్వ వైభవం : మంత్రి సవిత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు ట్రెండ్ కు తగ్గట్టు శిక్షణిచ్చి... చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖా మంత్రి ఎస్.సవిత తెలిపారు. గురువారం ఆమె మంగళగిరి ఆటోనగర్ లో ఉన్న వీవర్ శాలను సందర్శించారు. మగ్గాలు ఏర్పాటు, స్టోర్ రూమ్, క్వాలిటీ కంట్రోల్ రూమ్, సేల్స్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. 20 స్టాండ్ లూమ్స్, జాక్ మిషన్ల పనితీరును తిలకించారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్ శాల ఎంతో మందికి శిక్షణివ్వడంతో పాటు స్వయం ఉపాధి కల్పిస్తోందన్నారు. వందలాది కుటుంబాలు వీవర్ శాల ద్వారా ఉపాధి పొందుతున్నాయని, ఇది ఎంతో ఆనందకర విషయమని అన్నారు. వీవర్ శాలలో పనిచేస్తూనే, ఇళ్ల దగ్గర సొంతంగానూ

మిగతా 3లో..

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**తుళ్లూరు మేజర్ న్యూస్..** ఇటీవల సంభవించిన వరదప్రభావిత ప్రాంతమైనటువంటి తుళ్లూరు మండలం రాయపూడి పెద్దలంక కృష్ణానది నడి బొడ్డున ఉన్నటు వంటి ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులు కు గురువారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. తుళ్లూరు గ్రామంకు చెందిన పోస్టల్ డిపార్ట్మెంట్ సూపర్నెంట్ గా పని చేసి రిటైర్డ్ అయ్యి హైకోర్టులో న్యాయవాది పనిచేస్తున్నటువంటి మేరీగామోహన్ రావు సౌజన్యంతో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకములు బ్యాగులు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కష్టాలు ఉన్న తోటివారికి సహాయం చేయాలనే దృక్పథంతో తోనే ఈ కార్యక్రమం తలపెట్టినట్లు మోహన్ రావు చెప్పారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు పి హెచ్ సి డాక్టర్ మరియు రిటైర్డ్ మాస్టారు గంజిమాల ఇజ్రాయిల్, బిజెపి పార్టీ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, పెద్దలంక గ్రామ తెలుగుదేశం నాయకుడు మెండెం నాగరాజు ,స్కూల్ హెచ్ఎం సురేష్ మాస్టర్ , సాగర్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## రైలుపేటలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్** దుగ్గిరాల గ్రామంలోని రైలుపేటలో గల రుద్రభూమి ప్రాంతంలో గురువారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను కూటమ నాయకులు పంచాయతీ అధికారులు నిర్వహించారు ఆ ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు ఈనెల 17 నుంచి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు మంచిని తీసుకుని చెడును విడిచి పెట్టే విధంగా చెత్తను తొలగించి ఆరోగ్య సమాజం ఏర్పడే విధంగా అందరూ ఉండాలన్నారు రానున్న కాలంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు దిగజంగా జరగాలని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. సర్పంచ్ బి ఖుషి భాయ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ వల్లూరు నరసింహారావు గద్దె వాసు ,పంచాయతీ కార్యదర్శి శరత్ విఆర్ఓ లు మహేష్ బాబు ఫకీరయ్య , సర్వేయర్లు వెంకటేష్ ,అశోక్ , దేశం పార్టీ నాయకులు నాయుడు బాబురావు ,గణేష్ శంకర్ నాయక్ మహిళా పోలీసులు సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ జన్మదిన వేడుకలు

### 250 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి మండలం పెదవడ్ల పూడి గ్రామంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ జన్మదిన వేడుకలు జేకేసి యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులకు భోజనం స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను అందజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, చాక్లెట్లు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్, కొడవలి ఆనంద్, చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, ముద్దుకూరి రమేష్, జాలాది సందీప్, కటారి సాంబయ్య, గడ్డిపాటి సాంబశివరావు, కట్ట దుర్గారావు, మీనుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు పెట్టుబడి సాయం కోరుతు అర్జీ సమర్పణ



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు మంజూరు చేయాలి ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులకు, రైతులకు అన్నదాత పెట్టుబడి సాయం రూ. 20 వేలు రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని సచివాలయ అధికారి అరుణకు వినతిపత్రం అందజేశారు. నిజమైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ చేయాలని రైతులు కోరారు.

# వ్యాపార స్థలంగా మారిన ప్రధాన రహదారి

### అధికారులంటే లెక్కలేదు
### సమయానికి మించి రాత్రి వేళల్లో వ్యాపారాలు



**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్యారిస్ గా పేరు గాంచిన తెనాలి పట్టణానికి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన తెనాలి రైల్వే స్టేషన్ కి నిరంతరం ప్రయాణికులను దింపేందుకు వాహనాలు నిత్యం రద్దీగా ఉంటాయి. అదే విధంగా తెనాలి పట్టణానికి చెందిన బాలాజీ రావు పేట,యడ్ల లింగయ్య కాలని, కఠివరం,కొలకలూరు మీదగా గుంటూరు ప్రజలు ఈ రహదారి నుండే రాత్రి వేళల్లో కూడా ప్రయానణిస్తారు.కానీ ఎటు చూసినా రైల్వే స్టేషన్ దాటి బయటపడాలంటే, వ్యాపారస్తుల పద్మ వ్యూహంలో నుండి ఎలా తప్పుకోవాలో తెలియక, పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడు వలే ప్రాణాంతకమైన ప్రమాదాలకు గురి అవుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాపారుల నుండి కనీసం పాదచారులకు నడిచేందుకైనా దారి ఉండేలా, వాహనాలు అడ్డు రాకుండా వ్యాపార దుకాణాల ద్వారా మూసుకుపోతున్న రహదారిని, వ్యాపారుల నుండి ప్రజలను రక్షించాలని పట్టణ ప్రజలు సంబంధిత పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఎన్ని సార్లు చెప్పినా లక్ష్మీ దుర్గ టిఫిన్ సెంటర్ వారు లెక్కలేనితనంగా ప్రజలపై విరుసుకుపడుచున్నారని, ఇప్పటికైనా వ్యాపారులను అదుపు చేయాలని, రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని వ్యాపార స్థలంగా మార్చారని ,సంబంధిత పోలీస్ శాఖ వారు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంబించిన వెనిగళ్ల



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని నిమ్మగడ్డ ఫౌండేషన్ జిల్లా పరిషత్ పాఠశాల నందు గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే క్రీడలలో మొదటిరోజు బాలిక లపాఠశాల విద్యార్థు నులు పాల్గొన్నారు. ఏడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు .ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో పి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు .ఆటలకు సంబంధించిన ఎన్నో .ఉపాధి అవకాశాలను పొందడం జరుగుతుందన్నారు .రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు .ఏ సమాజంలో నైనా విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమైన విఅన్నారు .నేటి తరంలో విద్యార్థులు చర.వానికి ఎక్కువ మక్కువ చూపించడంతో గమనించి నప్రభుత్వం పాఠశాలలో క్రీడలు ఎంతో ముఖ్యమైనవిగా భావించి ,వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వ ల్లూరు నరసింహారావు , గద్దె వాసు , సర్పంచ్. కృషి భాయ్, డి ఎల్ డి ఓ కే. పద్మావతి ,మండల విద్యా వనరుల అధికారులు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమేష్ హెచ్ ఎం ఎం .బాల సుందరం పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నీలి నీడలు మమ్మలిని వెంటాడుతున్నాయి

### టిడిపి సీనియర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏ ముఖ్యమంత్రి కూడా కష్టపడని విధంగా చంద్రబాబు కష్టపడుతున్నారని టిడిపి సీనియర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారి అన్నారు. గురువారం ఉదయం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నారా లోకేష్ మంగళగిరి నియోజక వర్గ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. చింతా చచ్చిన పులుపు చావలేదు చందంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ తీరు ఉందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఐక్యతగా పని చేస్తుందన్నారు. ఏ తప్పు చేయకుండానే మంగళగిరి కోర్టుకు తి రగాల్సి రావటం బాధాకరంగా ఉందన్నారు. 77 ఏళ్ల వయసులో కోర్టు కు వెళ్ళటం రావటం ఇబ్బంది గానూ, వేదన కలిగిస్తుంది. అందుకే నా లాంటి బాధితుల ఆవేదన మేరకే రెడ్ బుక్ అమలు జరుగుతుంది. ఎర్ర పుస్తకం అంటే కొంత మందికి భయం వేస్తుంది. అమరావతి రాజధాని రైతులు చాలా కష్టాలు పడ్డారు. రాజధాని అభివృద్ధి చెందితే లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, లీగల్ సెల్ ప్రతినిధులు హరిబాబు, కూరపాటి మురళీరాజు, గోవాడ దుర్గరావు తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం



**పెదకాకాని మేజర్ న్యూస్:** ఇటీవల ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అతలా కుతల మైన వరద బాధితులకు పెదకాకాని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలను పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ద్వారా గురువారం ముఖ్యమంత్రి. సహాయనిధి అందజేశారు.

## రాహుల్ పై వ్యాఖ్యలకు - కాంగ్రెస్'నిరసన



**తెనాలి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై, బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, సబ్ డివిజన్ పోలీస్ అధికారికి, ఫిర్యాదు చేయటం జరిగిందని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు. సాంబశివుడు తెలియజేశారు. గత కొద్ది కాలంగా బిజెపి నాయకులై, రవ్వనత్ సింగ్ బిట్టు, తరవీందర్ సింగ్, రఘునాథ్ సింగ్ లు రాహుల్ గాంధీని ఉగ్రవాది అని,ఆయన నాలుక కోస్తే 11 లక్షలు బహుమతిగా ఇస్తాం అని ప్రకటించడం, లాంటి వ్యాఖ్యలు సమంజసం కాదని,మనం అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే సందేహం కలుగుతుందని, ఈ రకమైన వ్యాఖ్యలు భారత లౌకిక రాజ్యాంగానికి తూట్లు పడవడమేనని చందు సాంబశివుడు పేర్కొన్నారు. ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ అవసరం ఎంతో ఉందని, రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులు ఈ దేశం కోసం తమ ప్రాణాలర్పించారని అలాంటి కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ పై ఈ రకమైన వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధరరావు, పి.శివకుమార్,ఎం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** భారీ వర్షాల కారణంగా ఫిరంగిపురంలోని మహాత్మా గాంధీ చేనేత సొసైటీ, అంబేద్కర్ హరిజన సొసైటీలపై చెట్లు పడి షెడ్డులు దెబ్బతిన్నాయి. విషయాన్ని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, కలెక్టర్ నాగలక్ష్మి దృష్టికి ఫిరంగిపురం తహసిల్దార్ రాజా రమేష్ తీసుకెళ్లారు. వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికులు 72 మందికి ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపించారు. వాటిని తహసిల్దార్ రాజా రమేష్ గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిరంగిపురం టిడిపి మండల అధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు, నాయకులు పసల తామస్, యనమాల ప్రకాష్, అప్పారావు, కొండలు, హృదయ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు ఎన్నారై విద్యార్థుల చేయూత







**మేడికొండూరు మేజర్ న్యూస్:** ఎన్నారై కళాశాల విద్యార్థుల సేవా నిరతి. మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ సేవా నేర్పిని చాటుకున్నారు విజయవాడ లో ఇటీవల సంభవించిన బుడమేరు వరద బాధితులను వారి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకరించడానికి తమ వంతు సహాయంగా ఐదు రోజులు సింగినగర్ నున్న పరిసర ప్రాంతాలలో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలు తరలించుటకు రోజున మరియు నీరు నిత్యావసర సరుకులు అందించడంలో తమ దాతృత్వాన్ని చాటుకున్నారు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అలాగే కళాశాలలో ఉన్న తమ తోటి విద్యార్థులకు నుంచి సేకరించిన 35 వేల రూపాయలను పేద ప్రజలకు అందిస్తూ తమ సేవా నేర్పిన చాటుకున్నారు ఇటువంటి సేవ నిరతి పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కోటా శ్రీనివాస్ గారు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు గారు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వివిధ శాఖ అధిపతులు పాల్గొన్నారు కళాశాల సెక్రటరీ శ్రీలపాటి రాజేంద్రప్రసాద్ గారు అభినందిస్తూ ప్రతి వ్యక్తి తమ జీవితంలో సాటి మనిషి పట్ల దయ కలిగి సేవా నైతికలిగి జీవించాలని వరద బాధితులను ఆదుకున్న విద్యార్థులను అభినందించారు

# కౌలు రైతు కథ కన్నీటి వ్యధ..!

**గుంటూరు జిల్లా.నేటి దిన పత్రిక సూర్య బ్యూరో:** ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేసినా కౌలు రైతులకు నోటికి.. చేతికి దూరం తగ్గడం లేదు. కౌలుతో సహా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంత వెచ్చించినా ప్రకృతి విపత్తులతో పంట చేతికి రాని సందర్భాలే ఎక్కువ. దీంతో భారీగా కౌలు రైతులు నష్టపోతున్నారు. వీరికి సీసీఆర్ (క్రాప్ కల్టివేటర్ రైట్) కార్డులను ప్రస్తుతం విరివిగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వం వీటిని సక్రమంగా అందించలేదని విమర్శ ఉంది. గత ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆరోపణలు కూడా వచ్చాయి. గత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా వ్యాప్తంగా 70 శాతం మంది కౌలు రైతులు గుర్తింపునకు నోచుకో లేదు. పెట్టుబడి సాయం, పంట ఉత్పత్తులను అమ్ముకోవడం, నష్ట పరిహారం లేదా ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, పంటల రుణం ఇలా ఏది వర్తించాలన్నా సీసీఆర్ కార్డు ఉండాల్సిందే. వీటన్నిటికి ఈ కార్డు ఉంటేనే కౌలు రైతులకు అర్హత ఉంటుంది. ప్రస్తుత తరుణంలో ఉన్నతాధికారులు జిల్లావ్యాప్తంగా కౌలు రైతులందరికీ సీసీఆర్ కార్డులు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో వచ్చిన విమర్శలకి తావు ఇవ్వకుండా ఉండాలి. .

**ఖరీఫ్ సీజన్ మొదలైందని**

ఈ సీజన్లోనైనా అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే తమకు సీపీఆర్ కార్డులు అందుతాయని కౌలు రైతులు అంటున్నారు. సకాలంలో అందుతాయా లేదా అనే అనుమానం రైతుల్లో వ్యక్తమవుతోంది. ఖరీఫ్ సీజన్లో కొన్ని పంటలు సాగు చేసేందుకు రైతులు సొంత భూమి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలకు తోడు, గతంలో ప్రభుత్వ హయాంలో రైతుల ఖాతాలో జమ అయిన రైతు భరోసా చేదోడుతో సాగు చేశారు . కానీ ఇప్పుడు కూడా కౌలు రైతుల పరిస్థితి రబీ సీజన్లో కూడా అగమ్య గోచరంగా ఉందని చెబుతున్నారు. వారికి గత ప్రభుత్వాలయంలో సరైన ఆసరా అందలేదనే విమర్శ లు వచ్చాయి. . ప్రభుత్వం ఏటా వారికి అందించే సీసీఆర్‌సీ పత్రాలు ఇప్పటికీ చాలామందికి అందలేదని తెలుస్తోంది. గతంలో కార్డులు ఉన్న రైతులు కొంతమంది మళ్లీ రెన్యువల్ చేయించుకున్నారు. మరికొందరు మరిచిపోయినట్లుగా ఉన్నారు. .భూ యజమాని అనుమతితో కార్డును రెన్యువల్ చేయించుకోవాలి. ఈ ప్రక్రియ మొత్తం మే నెలాఖరు వరకు ముగించి ఖరీఫ్ ప్రారంభమయ్యే జూన్ నెల మొదటి రెండు వారాల్లో రైతులకు కార్డులు ఇవ్వాల్సి ఉండగా సెప్టెంబర్ నెల వచ్చినా నేటికీ కొంతమంది కార్డులు రెన్యువల్ కాలేదు అని రైతుల్లో అవగాహన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చినట్లు తెలుస్తోంది. సంబంధిత పత్రాలను కౌలు రైతులు సమర్పిస్తే వీఆర్వో ఆమోదంతో కార్డులు కౌలు రైతులకు అందుతాయి. ఈ ప్రక్రియ అంతా జరిగి కార్డులు కొన్ని గత ఏడాది జూలై మొదటి వారంలో రైతులకు అందజేశారు. . కార్డులు ఉన్న కౌలు రైతులకు రబీ సాగుకు అవసరమైన రాయితీ విత్తనాలు, రైతు భరోసా సాయం కూడా అందే అవకాశం ఉంది. సొంత భూమి ఉన్న రైతులే పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం నానా అగచాట్లు పడుతోంటే సీసీఆర్ కార్డులు లేని కౌలు రైతుల కష్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు.

**కొరవడిన అవగాహన..** సీసీఆర్ కార్డులు అందరికీ అందకపోవడానికి కారణం భూ యజమానులకు వీటిపై అవగాహన లేకపోవడమే. కౌలుదారులకు న్యాయం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ముందు భూ యజమానులకు సీసీఆర్ కార్డులపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి. కౌలు రైతులకు ఈ కార్డు ఇవ్వడానికి అంగీకరిస్తే తమ భూహక్కుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలియజెప్పాలి. ఈ కార్డు మనుగడలో ఉండేది కేవలం 11 నెలలే కాబట్టి తరువాత యజమాని కౌలుదారును మార్చుకున్నా లేక కౌలును రద్దు చేసుకున్నా ఎలాంటి ఇబ్బంది ఉండదని వివరించాలి. కానీ క్షేత్ర స్థాయిలో వీటి మీద అవగాహన కల్పించాల్సిన యంత్రాంగం గతంలో అంతగా శ్రద్ధ చూపలేదని విమర్శ వచ్చింది . దీనివల్ల గుంటూరు జిల్లా వ్యాప్తంగా కొద్ది శాతం మంది మాత్రమే కౌలు రైతులుగా గుర్తింపు పొందుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే కౌలు రైతులకు మేలు జరుగుతుందని రైతు సంఘ నాయకులు అంటున్నారు.

**గిట్టుబాటు కాక వెనుకంజ వేస్తున్న కౌలు రైతులు..** వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయడం దుర్భరంగా మారింది. దీని వల్ల కౌలు రైతుల సంఖ్య జిల్లాలో బాగా తగ్గిపోతోంది. కౌలు సేద్యం చేసిన రైతుకు కష్ట నష్టాలు, అప్పుల చిట్టాలే మిగులుతున్నాయి.నీటి సౌకర్యం బాగా ఉంటే ఎకరాకు వేలకు వేలు కౌలు కట్టాలి. తీరా ప్రకృతి విపత్తులతో నష్టం వచ్చినా కౌలు చెల్లించాల్సిందే! మార్కెట్‌లో ధర లేకపోయినా నష్టపోవాల్సిందే. ఈ బాధలు పడలేక చాలామంది కౌలు వ్యవసాయం చేయడానికి సాహసించడం లేదు.

**అంతంత మాత్రంగానే..** జిల్లా వ్యాప్తంగా దాదాపు 4 లక్షల మంది రైతులు ఉన్నారని అంచనా. వీరిలో 90 నుంచి లక్ష మంది కౌలు రైతులు ఉంటారని చెబుతున్నారు. వారిలో సీసీఆర్ కార్డులు చాలా కొద్ది మందికే ఉన్నాయి. గత ఏడాది ఉమ్మడి జిల్లాలోనే ఈ సంఖ్య 55 వేలు దాటలేదు. దీనిని బట్టే అర్థం చేసుకోవచ్చు.. కార్డుల జారీ ప్రక్రియ ఎంత లోపభూయిష్టంగా ఉందో. సీసీఆర్ కౌలు రైతుల కష్టాలన్నింటినీ తీర్చే సంజీవని అని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు మరోలా ఉన్నాయి. వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టపోతే అందించే బీమా... దిగుబడులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర అన్నింటికీ సీసీఆర్‌సీ లింకు తప్పనిసరి. గత ప్రభుత్వంలో ఈ మెలిక లేకపోవడంతో కౌలు రైతులకు కొన్ని ఫలాలు అందేవి. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని వల్లె వేసే వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ సంస్కరణలు, ప్రక్షాళనల వల్ల కనీసంగా కూడా తమను మేలు జరగడం లేదని జిల్లా కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారు.

రుణాల వాటా 2 శాతమే!

ప్రతి ఏటా జిల్లా రైతాంగానికి ఇచ్చే వేల కోట్ల రుణ పద్దులో కౌలు రైతుల వాటా 10 శాతం ఉండాలని ప్రభుత్వం చెబుతోంది. కానీ వాస్తవానికి ఈ వాటా చాలా తక్కువగా ఉంటోంది. వీరికి అందించే రుణం 2 శాతం కూడా దాటడం లేదు. దీంతో ప్రతి సీజన్ ప్రారంభంలో కౌలు రైతులు పెట్టుబడి సాయం కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. వ్యాపారులు అధిక వడ్డీలు, కమీషన్ల పేరుతో దోచుకోవడంతో కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారు. భూ యజమానులే బ్యాంకు రుణాలు అందక సేద్యం చేయలేకపోతున్న తరుణంలో ప్రైవేటు వ్యక్తుల మీదే ఆధారపడి సాగు చేస్తున్న కౌలు రైతుల బాధలు ఎలా ఉంటాయో ఊహించవచ్చు.

**కౌలు రైతులు నష్టపోతున్నారు**

జిల్లాలో కౌలు రైతులు చాలా మంది ఉన్నారు. దుక్కి దున్నడం దగ్గర నుంచి కోత కోసి పంట ఉత్పత్తులను అమ్మే వరకు ఎక్కడ ప్రతికూలత ఏర్పడినా నష్టపోవాల్సిందే. గత వారం నుండి వాతావరణంలో ఎన్నో మార్పులు రావడం వల్ల వరి, వాణిజ్య పంటలను తెగులు ఆశించి పంట చేతికి వచ్చే తరుణంలో రైతులు నట్టేట మునిగి పరిస్థితులు దాపురించాయి. సీసీఆర్ కార్డు లేకపోతే రైతు భరోసా, పంట బీమా, మద్దతు ధర ఇలాంటివి కూడా అందవు. కాబట్టి జిల్లాలోని కౌలు రైతులందరికీ సీసీఆర్‌సీ కార్డులు అందించాలి. కౌలు రైతులకు సీసీఆర్ కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. సీసీఆర్ కార్డుల వల్ల భూ యజమానికి నష్టం ఉండదు. దీనికి సంబంధించి ఇప్పటికే వివిధ మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు చెబుతున్నారే కానీ ఎక్కడ నిర్వహించారో వారికే తెలియాలి. వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వచ్చిన అన్ని దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారందరికీ కార్డులు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లోని సాధ్యమైనన్ని ఎక్కువ కార్డులు కౌలుదారులకు అందజేశామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

## ట్రెండ్ కు తగ్గట్టు నేతన్నలకు శిక్షణ..

(మొదటిపేజీ తరువాయి)

మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చేనేతలను అన్ని విధాలా అభివృద్ధి పరచడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. నేతన్నల అభ్యున్నతికి 2014-19 మధ్య అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో ట్రెండ్ కు తగ్గట్లు కొత్త డిజైన్లపై శిక్షణివ్వడమే కాకుండా ఉత్పత్తయిన దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. రాబోయే దసరా పండగను దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల అమ్మకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చేనేత కార్మికుల నష్టాలపై నివేదికలు తెప్పించామని, నష్టపరిహారం కూడా అందజేస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇల్లు మునిగిపోయిన చేనేత కార్మికులకు రూ.25 వేల నష్టపరిహారంతో నూలు కోసం అదనంగా రూ.5 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. అన్ని విధాలా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**మంత్రి లోకేశ్ పై చేనేత కార్మికులు ప్రశంసలు**

అంతకుముందు మంత్రి సవిత వీవర్ శాలలో పనిచేస్తున్న మహిళలను, కార్మికలతో ముచ్చటించారు. తమకు రోజుకు రూ.500ల వరకు కిట్టుబాటు అవుతోందని, ఇదే కాకుండా ఇంటి దగ్గర కూడా సొంతంగా పనిచేస్తూ ఆర్థికంగా బలోపేతమవుతున్నామని మహిళలు తెలిపారు. మంత్రి లోకేశ్ సౌజన్యంతో తమకు జాక్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారన్నారు. ఆర్డర్లు కూడా తెప్పించి ఇస్తున్నారని, దీనివల్ల తాము ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతోందని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, టీడీపీ మంగళగిరి నియోజక వర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నాగరాజు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన మందపాటి..



**గుంటూరు మేజర్ న్యూస్ :** తాడేపల్లి, క్యాంప్ కార్యాలయంలో గురువారం వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లాలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల గురించి జగన్ ఆరా తీసినట్లు మందపాటి చెప్పుకొచ్చారు.

## మార్చి నెలాఖరుకు హౌసింగ్ లేఅవుట్ ఇళ్లను పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి తో కలసి హౌసింగ్ లబ్ధిదారులు, ఆప్షన్ 3 గుత్తేదారులతో , అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులు, ఆప్షన్ 3 గుత్తేదారులతో మంత్రివర్యులు మాట్లాడి వారి సమస్యలను ఓపిగ్గా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ లే అవుట్ లో నివాసం ఉంటున్నవారికి విద్యుత్తు సౌకర్యం సక్రమంగా లేదని, ప్రధాన రహదారుల్లో వర్షం వస్తే ఇబ్బందిగా ఉందని మరమ్మత్తులు చేయాలని కోరారు. కొంత మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చారని స్థలాలు చూపించలేదని, కొంత మంది పట్టాలలో పేర్లు తప్పులు ఉన్నాయని తెలిపారు. ఒక మహిళ లబ్ధిదారు మాట్లాడుతూ గతంలో ఇళ్ళ నిర్మాణానికి ఎమినిటీస్ సెక్రటరీ చెప్పారని రూ.3.50 లక్షలు ఇచ్చామని అతను పారిపోయాడని, పోలీసులు పట్టించుకోవటం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై మంత్రివర్యులు స్పందిస్తూ పేరేచర్ల లే అవుట్ కు ప్రభుత్వం రూ.200 నుంచి 300 కోట్లు వరకు ఖర్చు చేసిందని, నివాసయోగ్యంగా నాణ్యమైన ఇళ్ళు నిర్మించి లబ్ధిదారులకు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించటం జరిగిందన్నారు. లే అవుట్ లో విద్యుత్ సమస్య లేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను అదేశించారు. స్థానికంగా ఉన్న లైన్ మెన్ మొబైల్ నెంబరును లబ్ధిదారులకు అందించి సమస్య ఉంటే వెంటనే తెలియచేయాలని, విద్యుత్ అధికారులు స్పందించకపోతే వెంటనే జిల్లా అధికారులకు తెలియచేయాలన్నారు. ఇళ్ళ నిర్మాణానికి నగదు తీసుకొని పారిపోయిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి లబ్ధిదారులకు నగదు ఇప్పించాలని పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రధాన రహదారి మరమ్మత్తుకు వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. లే అవుట్ లోని ఇళ్ళను ఫేజ్ లు వారీగా పూర్తి స్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో లబ్ధిదారుల వివరాలతో పాటు, ఇళ్ళ నిర్మాణాల పరిస్థితిని , నిర్మాణం ప్రారంభించాల్సిన ఇళ్ళ వివరాలపై హౌసింగ్, నగరపాలక సంస్థ, క్షేత్రస్థాయి ఎమినీటి సెక్రటరీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సమీక్షించాలన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మున్సిపల్ నూతన కమిషనర్గా శ్రీహరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో శ్రీహరిబాబు అనంతపురం జిల్లాలో అదనపు కమిషనర్గా పనిచేస్తూ చిలకలూరిపేటకు బదిలీ అయ్యారు, కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాజి మంత్రి చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఏనుగుపాలెంలో స్వచ్ఛతా హి సేవ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఏనుగుపాలెం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఎంపీ యు పి స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులచే పంచాయతీ కార్యదర్శి నరసయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ నేను పరిశభ్రంగా ఉండటంతో పాటు పరిసరాల పరిశుభ్రతకోసం కొంత సమయం కేటాయిస్తానని శపథం చేస్తున్నాను. ప్రతి సంవత్సరంలో 100 గంటలు , ప్రతి వారానికి 2 గంటల శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటాను అన్నారు. పరిసరాలను అశుభ్రపరచను మరియు వేరే వారిని అశుభ్రం చేయనివ్వను. అందరికంటే ముందు నేను, నా కుటుంబాన్ని, నా పరిసరాలను, నాకార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతాను. నేను ఈరోజు నుండి నాతోపాటు 100 మందితో నాలాగా పరిశుభ్రతకోసం 100 గంటలు సమయాన్ని కేటాయించేటట్లు చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, భారతదేశాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతున్నాను. అని పలు అంశాలను విద్యార్థులకు వివరించారు.స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ కేవలం రాజకీయ స్వాతంత్ర్యమునే కాక స్వచ్ఛమైన భారతదేశం మరియు అభివృద్ధిని కూడా ఆకాంక్షించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశను సాధించి తద్వారా స్వచ్ఛ భారత్ ను సాధించే లక్ష్యంతో నేను కృషి చేస్తానని ప్రతిజ్ఞ పూనుతున్నాను అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హనుమంతరావు, మురళీకృష్ణ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగల విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఈనెల 21వ న తెనాలి వ్యవసాయమార్కెట్ నందు జరుగు మాదిగల విజయోత్సవ ర్యాలీ జయప్రదం చేయాలని మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణములోని తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో చలో తెనాలి పోస్టర్ ఆవిష్కరణ జరిగినది. వినుకొండ నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమైక్య ఉపాధ్యక్షులు మాచర్ల బుజ్జి మాట్లాడుతూ ముఖ్య అతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కార్యక్రమానికి వస్తున్నారు కాబట్టి నియోజకవర్గం లోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు విద్యార్థులు మహిళలను వేలాది సంఖ్యలో పాల్గొని ఈనెల 21వ తారీఖున తెనాలిలో జరుగు సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ నాయకులకు పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరు శ్యామ్ మాదిగ పట్టణ అధ్యక్షులు పందుల కన్నీ శావల్యాపురం మండల అధ్యక్షులు జోసెఫ్ ఈపూరు మండలం సమన్వయకర్త స్వర్ణ ముసలయ్య బొల్లాపల్లి మండల అధ్యక్షులు దొరడ్ల పౌలు నూజెండ్ల మండలం అధ్యక్షులు మంద రాజు మాదిగ కోటి మాదిగ పంతుల స్టీవెన్ మాదిగ ఆనంద మాదిగ నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల అరెస్టు - 75 గ్రాముల బంగారం స్వాధీనం

### పాత్రికేయుల సమావేశంలో డిఎస్పి హనుమంతరావు - సిఐ సురేష్‌కు అభినందనలు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఒంటరి మహిళలు, వృద్ధులనే లక్ష్యంగా చేసుకొని మెడలో ఉన్న బంగారు గొలుసులను దోపిడీ చేసే అంతర్ జిల్లా దొంగలను పెదకూరపాడు సీఐ పత్తిపాటి సురేష్ చిత్తశుద్ధితో విదులు నిర్వహించి వారిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు దోపిడి వివరాలను సత్తెనపల్లి డి.ఎస్.పి హనుమంతరావు ఆయన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఉస్తిల దావీదు, తండ్రి చెన్నయ్య, బత్తుల సిసింద్ధి( శివ కుమార్) తండ్రి బాబురావు, బండారు వీరబ్రహ్మం (బ్రహ్మం) సత్తనపల్లి పెదకూరపాడు నియోజకవర్గాల పరిధిలో పలు గ్రామాలలో దొంగతనాలు చేసి బంగారం ఎత్తుకెళ్లారు. వీరి నుండి ఒకపేట బంగారు నాన్ తాడు -36.031 గ్రాములు, ఒక పేట బంగారు నాన్ తాడు -23.20 గ్రాములు, లక్ష్మీదేవి బొమ్మ ఉన్న రెండు పేటల బంగారు నాన్ తాడు 25 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నాం అన్నారు. పైన పేర్కొన్న ముద్దాయిలు ఈనెల 8వ తేదీన మధ్యరాత్రి సమయంలో మారణాయుధాలతో దాడి చేసి నాగిరెడ్డిపాలెంలో వృద్ధ మహిళను ఎరుకల కత్తితో దాడి చేసి ఇద్దరు వృద్ధులను తీవ్ర గాయాలు చేసి వృద్ధ మహిళ మేడలో 25 గ్రాములు ఉన్న రెండు పేటల బంగారు గొలుసు దోచుకెళ్లిన సంఘటనలో అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 18వ తేదీన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి విచారించగా సదరు పై ముద్దాయిలు వద్ద నుండి ఈ కేసులో దొంగిలించిన బంగారు నాన్ తాడు (25 గ్రాముల) ను, వారు గతం లో గతనెల 31న నకరికల్లు మండలం, నరసింగపాడు గ్రామం, లో పొలంలో ఒంటరిగా గేదెలను మేపుకుంటున్న ఒక మహిళ వద్ద కత్తితో బెదిరించి మెడలోని బంగారు నాన్ 36 గ్రాములు గత నెల 2 వ తేదీన నెకరికల్లు మండలం, గుళ్ళపల్లి గ్రామ శివారులో పచ్చ గడ్డి కోసుకుంటున్న ఒంటరి మహిళ వద్ద దోచుకెళ్లిన ఒక పేట బంగారు నాన్ త్రాడు 23 గ్రాములను సదరు ముద్దాయిల వద్ద నుండి స్వాధీనపరచు కోవడమైనది. సదరు దొంగలు బెదిరించడానికి ఉపయో గించిన ఎరుకల కత్తిని, వారు ఉపయోగించిన మోటార్ సైకిల్ ని మరియు ఒక మొబైల్ ఫోను వారి వద్ద నుండిస్వాధీన పరచుకున్నామన్నారు. కేసును చేదించుటలో కృషిచేసిన పెదకూరపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పత్తిపాటి సురేష్, ఎం రాజా - ఎస్ ఐ బెల్లంకొండ, హెడ్ కానిస్టేబుల్ మోర్ల అంకమరావు, సిబ్బంది షణ్ముఖ రావు, మోర్ల బాలకృష్ణ, రాజేష్ లను సత్తెనపల్లి డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## బధిరుల పాఠశాలలో మక్కెన పుట్టినరోజు వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు 59వ జన్మదిన వేడుకలు అభిమానులు మధ్య , పట్టణ సమీపంలోని విఠం రాజు పల్లి వద్ద గల సెయింట్ ఆన్స్ చెవిటి మూగ మానసిక వికలాంగుల పాఠశాల ఆవరణలో భారీ కేకు కట్ చేసి బదిరులకు పంచిపెట్టిన అనంతరం వారికి దుప్పట్లు స్టీల్ ప్లేట్లు అందజేసి అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి వెంకట్ రత్నం గుడివాడ గురునాథం రోడ్డ వీరాంజనేయరెడ్డి పత్రికా ప్రకటన వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు 59వ జన్మదిన వేడుకలు అభిమానులు మధ్య విటమ రాజు పల్లి వద్ద గల సెయింట్ ఆన్స్ చెవిటి మూగ మానసిక వికలాంగుల పాఠశాల ఆవరణలో భారీ కేకు కట్ చేసి దివ్యాంగులకు పంచిపెట్టారు అనంతరం వారికి దుప్పట్లు స్టీల్ ప్లేట్లు అందజేశారు వారు మాట్లాడుతూ మక్కెన మల్లికార్జున రావు ఎంతో క్రమశిక్షణ నిబద్ధత కలిగిన నాయకుడని ఆయన మరి ఎంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఇలానే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు కార్యక్రమంలో రెడ్డి వెంకట్ రత్నం గుడివాడ గురునాథం రోడ్డ వీరాంజనేయరెడ్డి మార్కెట్ నన్నేసా గోవిందరాజులు ఇశ్రాయేలు డి.కొండాచారి వజ్రాల కృష్ణారెడ్డి మన్యం వెంకటేశ్వర్లు ఎర్రం శెట్టి జయరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీ సారథ్యంలో ఘనంగా మక్కెన పుట్టినరోజు వేడుకలు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టణంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు వారి సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి గోనుగుంట్ల లీలావతి లు ఏర్పాటుచేసిన కేక్‌ని కట్ చేసి మిఠాయిలు పంచుకు న్నానంతరం జీవి మాట్లాడారు. తమ స్నేహం జీవితాంతం ఇలానే కొన సాగుతుందని మా మిత్రుడు మక్కిన మల్లికార్జునరావు పుట్టినరోజు వేడుకలు మా సార్ దిన జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన మనోభావాలను వ్యక్తం చేశారు. కొందరు స్వార్ధపరులు తమ మధ్య విభేదాలు సృష్టించేందుకు అనేక కుట్రలు పన్నుతున్నారని అవన్నీ మా మధ్య సృష్టించలేరని తెలిపిన ఆయన భవిష్యత్తులో ఒకరికొకరు అనే విధాల సహకరించు కుంటూ కలిసి మెలిసి ఉంటామని తెలిపారు ఆయన వెంట టిడిపి నాయకులు జీవి మక్కెనల యువత పాల్గొన్నారు.



# ఏ.యం.ఆర్ సంస్థ దౌర్జన్యాలపై ధర్నా చేపట్టిన గ్రానైట్ అసోసియేషన్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని యడవల్లి గ్రామ పరిధిలో ఉన్నటువంటి రామలింగేశ్వర గ్రానైట్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికులను బుధవారం రాత్రి ఏ.యం.ఆర్ సంస్థకు చెందిన వ్యక్తులు విచక్షణ రహితంగా దాడి చేశారని గ్రానైట్ అసోసియేషన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. యడవల్లి దగ్గర నుంచి ఈటి జంక్షన్ వరకు ఏ.యం.ఆర్ సంస్థ డౌన్... డౌన్ అంటూ నిరసన ప్రదర్శన చేశారు. రహదారి మీద కూర్చొని ధర్నా చేపట్టారు. ఆ సంస్థ వారు పెట్టిన చెక్ పోస్టు లను మూయించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మా దగ్గర నగదు వసూలు చేస్తున్నవారు... దొంగల కన్నా హీనంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మా మీద బ్రతికే వారు కార్మికులను ఎందుకు కొట్టారు చెప్పాలని డిమాండ్ చేశారు. వారు ఇచ్చిన బిల్లులు చూపించటము ఆలస్యం అయితే వెంబండించి కొట్టావల్సి ఎందుకు వచ్చిందో ఈ విషయం తేలే వరకు చెక్ పోస్టులు నడపాటాని వీలు లేదని నాయకులు తేల్చిచెప్పారు.ఆ సంస్థ దౌర్జన్యాలు ఎక్కువ అయ్యాయని, గత ప్రభుత్వం లోను వీరే మాకు బిల్లులు ఇచ్చే వారని.. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం వచ్చిన తమకు అన్యాయం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ నాయకులు ఒంటిపులి ఆంజనేయులు, కార్తికేయ వెంకటేశ్వర, గాయాల నాగయ్య, చిలుకూరి చైతన్య, లక్ష్మీ శెట్టి బాలాజీ, తోట కోటేశ్వరరావు, అల్లం శ్రీనివాస రావు, తన్నీరు దానయ్యతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈపూరు పాఠశాలలో మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక





**ఈపూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికలో భాగంగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల బాల బాలికలకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఎం ఈ ఓ రామ తులసి అధ్యక్షతన గురువారం అండర్ 14 అండర్ 17 మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈపూరు, ముప్పాళ్ళ, కొండ్రముట్ల, కొచ్చర్ల, ఇనుమెల్ల తదితర గ్రామాలలోని ఉన్నత పాఠశాలల నుంచి, ఈపూరు మోడల్ స్కూల్ నుంచి విద్యార్థిని విద్యార్థులు ఎంపికలో పాల్గొనగా, విద్యార్థినీ విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు కోకో, కబడి, వాలీబాల్ పోటీలు నిర్వహించి మండల స్థాయిలో క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు 23వ తారీకు నుండి మూడు రోజులు పాటు వినుకొండ పట్టణంలో జరగబోయే నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు ఎంపిక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణా రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రెటర్ మద్దం వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు వైవి చిరంజీవి, కే శ్రీహరి, కే కోటేశ్వరరావు, రూట్ మేరీ, కే వెంకట గోపి, ఆర్.శ్రీనివాస్తదితరులు పాల్గొని నిర్వహిం చడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో వైకాపా విలీనం : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర చరిత్రలోనే చెరగని సంక్షేమ సంతకం చేస్తున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనతో విపక్ష వైకాపా దిక్కుతోచని స్థితిలో పడిందని, కాంగ్రెస్ పార్టీలో వారి విలీనం ఖాయంగా కనిపిస్తుందంటూ తెలుగుదేశం పార్టీ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సాగుతున్న ప్రజాకర్షక పాలన తో ఇక వారికి పుట్టగతులు ఉండవనే వైకాపా నేతలంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో పలువురు వైకాపా నేతలు తమ సొంతగూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకోగా, వాళ్లందరికంటే ముందుగా జగన్ కూడా అదే పనిలో విలీన రాయబారాల్లో బిజిబిజీగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో పార్టీ ఓడిపోయిన దగ్గర్నుంచి బెంగళూరు లో అదే పనిగా పెట్టుకున్నట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నెల 20వ తేదీతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వందరోజుల సందర్భంగా గురువారం ఈమేరకు గుంటూరులోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే జీవీ. ఎన్డీయే కూటమి 100 రోజుల పాలన అద్భుతంగా ఉందని ప్రజలు శభాష్ అంటుంటే జగన్, వైకాపా నేతలు జీర్ణించుకోలేక అవస్థ పడు తున్నారని చురకలు వేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రభుత్వం మాది అని ప్రజలంతా అనుకునేలా తమ ప్రభుత్వం 100 రోజుల పాలన సాగిందన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటునే రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయే జూన్-14వ తేదీన చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని, మాటిచ్చిన సంక్షేమాన్ని రెండింతలుగా అందించడంలో కూటమి చరిత్ర సృష్టిస్తోందన్నారు. మరీ ముఖ్యంగా వైకాపాలో వణుకు తారాస్థాయికి చేరిందన్నారు. జీవీ. రామలక్ష్మణు లాగా సమన్వయంతో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దెబ్బతో వైకాపా మొత్తం తట్టాబుట్టా సర్దుకునే పనిలో పడిందన్నారు. ఈ సూపర్ హిట్టు జోడి పాలన, ఇటు రాజకీయంలోనూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. వైసీపీ నాయకులు ఏం చేయాలో అర్థంగాని పరిస్థితిలో తలోదారి వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో కీలక నేతగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి తర్వాత ఆ పార్టీ పతనం మరింత వేగం పుంజుకోవడం ఖాయమన్నారు. బాలినేని బాటలోనే ఇంకా చాలామంది నాయకులు



ఎవరి దారి వారు చూసుకుంటున్నారని, వైసీపీకి మనుగడ లేదని, అక్కడ ఉంటే ఉనికికే ప్రమాదమని వాళ్లంతా ఒక నిర్ణయానికి వచ్చేశారన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరాలనే ఉద్దేశంతో బెంగళూరులో కూర్చొని మంతనాలు జరుపుతున్నారని వెల్లడించారు. ఇలా స్వయంగా పార్టీ అధ్యక్షుడే దిక్కులేని పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో చేరాలని జగన్‌రెడ్డి చూస్తుంటే ఆ పార్టీ నాయకులు ఏ పార్టీలో చేరాలో తెలియక సందిగ్ధంలో పడిపోయారన్నారు. కొంతమంది బీజేపీలోకి, మరికొంతమంది తెలుగుదేశంలోకి, ఇంకొంతమంది కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలిపారు. ఇక భవిష్యత్తులో వైసీపీకి మనుగడ ఉండదన్నారు. భవిష్యత్తులో ఏపీని దేశానికే ఆదర్శంగా స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఆశయంతో చంద్రబాబు, పవన్ కష్టపడి పని చేస్తున్నారని, రానున్న 15 సంవత్సరాల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందుతోందని చెప్పారు. దేశంలోనే ఏపీ ఒక ఆదర్శంగా నిలబడుతుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆశ భావం వ్యక్తం చేశారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం : మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెదేపా బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కనీస వేతనం 25 వేల రూపాయలు ప్రకటించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణులను కమిటీ సభ్యులుగా నియమించడం జరుగుతుందని ప్రకటించడం అభినందనీయ మన్నారు. దేవాలయాల్లో పనిచేసే వాయిద్య కళాకారులకు, వృత్తి దారులకు ఉద్యోగ భద్రతా కల్పిస్తామని ప్రకటించడం ఆనందదాయక మన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రద్దు చేసిన నాయీబ్రాహ్మణులకు చెందిన అన్ని జీవోలను మళ్ళీ అమలులోకి తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థల స్థాయిలో సెలూన్లు ఏర్పాటుకు ప్రోత్సాహాలను అందిస్తామని, షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. పోలీసు బార్బర్, హాస్పిటల్ బార్బర్ పోస్టుల నియామకం కోసం ఇచ్చిన జీవో 26ను అమలయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. పంచాయితీ, మునిసిపల్ కాంప్లెక్సుల్లో నాయీబ్రాహ్మణులకు షాపులు కేటాయిస్తామని అన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో బ్యూటీషియన్ కోర్సులు, సంగీత కాలేజీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గత వైకాపా ఐదేళ్ల పాలనలో సంక్షేమం పేరుతో 10వేల రూపాయలు ఇవ్వటం ఎలా సంక్షేమం అవుతొందని, వైసిపి ఇచ్చే 10 వేల రూపాయలు నాయి బ్రాహ్మణులు తమ షాపుల్లో పని చేసే వర్కర్స్ కు నెలకు 10వేలు పైనే జీతాలు ఇస్తుంటే, జగన్ ప్రభుత్వం ఏడాదికి 10వేలు ఇస్తూ సంక్షేమం అని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కోటి రూపాయల నిధులతో 1986లో నాయిబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, చంద్రబాబు నాయుడు హయాంలో 70 కోట్ల వరకు నిధులు ఇవ్వడం జరిగిందని, 15 మంది నాయిబ్రాహ్మణ సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పడి సహకార సంఘాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే 30 లక్షల రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ రుణం మంజూరు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఆదరణ పథకం ద్వారా కుల వృత్తులు, చేతి వృత్తులవారికి పరికరాలను అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నాయీబ్రాహ్మణా సేవాసమితి కన్వీనర్ కూరపాటి రఘురామయ్య, పల్నాడు జిల్లా నాయీబ్రాహ్మణా సేవాసమితి సభ్యులు వక్కలగడ్డ రాఘువ, దమ్మాలపాటి వరప్రసాద్, కొండేపాటి శివరాం ప్రసాద్, టెంపల్లి శ్రీనివాసరావు, రావిపాటి ప్రసాద్, గంధం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం రైతుల ఖాతాలో జమ చేయాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం కింద కూటమి ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబ ఉన్నడి సాయం 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు ఆధ్వర్యంలో పెదకూరపాడు తహసిల్దార్ దానియేలుకు వినతిపత్రం గురువారం అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, పెదకూరపాడు మండలాల్లోని పత్తి రైతులు, అపరాలు, ఇతర పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్టుబడి సహాయం వెంటనే అందిస్తే రైతులకు మేలు జరుగుతున్నారు. వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మంచి పరిణామం కానీ ఆ సాయాన్ని కనీసం 20 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు ఎస్ వెంకటేశ్వర్లు, ఎం నరసింహారావు, పి వెంకట్రావు, సురేష్, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి : ఇన్వెస్ట్ గేటర్ నరసింహారావు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ఐడిఎస్ టీం ఇన్వెస్ట్ గేటర్ కే నరసింహ రావు వెల్దుర్తి యూనిట్లో గల గుండ్లపాడు గ్రామంలో రైతులను కలిసి ప్రకృతి వ్యవసాయం, పిఎండిఎస్, సీఎన్ఎఫ్ పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులనుండి ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రసాయనిక వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమి సారవంతం తగ్గటంతో పాటు పర్యావరణం కూడా కలుషితమై పోతుందని తద్వారా మానవుని ఆయుష్షు తగ్గుతుందన్నారు. ఈక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపి అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిఆర్పి నాగరాజు, ఐసిఆర్పిలు కే.చెన్నయ్య, కే.శోభారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 24న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం

**మాచవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 24వ తేదీన మాచవరం మండల ప్రజా పరిషత్ సర్వసాధారణ సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో ఎం.వి .ప్రసాద్ గురువారం తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు దారం అంబులమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఈ విధ శాఖ అధికారులు తమ శాఖలకు సంబంధించిన రికార్డులతో హాజరుకావాలని ఆయన అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కాకుండా ప్రతి అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన తెలిపారు.

## నేడు పిన్నెల్లికి “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమానికి యరపతినేని రాక.

**మాచవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఈ 100 రోజుల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి శుక్రవారం సాయంత్రం 5:00 గంటలకు మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో జరిగే “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొంటారని ఇన్చార్జి ఎంపీడీవో ఎం.వి.ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 20 నుండి 26 వరకు సచివాలయ సిబ్బందితో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిన్నెల్లి వస్తున్నందున మండలంలోని మహాకూటమి నాయకులు మహాకూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు తెలిపారు.

## చుక్కల భూములు రీ వెరిఫికేషన్

### పెదకూరపాడు తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు తహాశీల్దార్ కార్యాలయాన్ని గురువారం డిప్యూటీ కలెక్టర్ కుమోదిని సింగ్ సందర్శించి చుక్కల భూముల వివరాలను సేకరించారు. పెదకూర పాడు నియోజకవర్గంలో ఫ్రీ హెూల్డ్ చేయబడిన చుక్కల భూములు, అసైన్మెంట్ భూములు వివరాలను రీ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూచుక్కల భూములు,అసైన్మెంట్ భూములు వివరాలను రియల్ ఫికేషన్ చేశామని తెలిపారు.వారి వెంట డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాసరావు, సబ్ రిజిస్టర్ అధికారి వెంకటేశ్వరరావు, పెదకూరపాడు తహసిల్దార్ దానియేలు, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## పల్నాడు క్రీడాకారులు జాతీయస్థాయిలో ఎదగాలి

### ఎస్‌జీఎఫ్ మండల స్థాయి సెలక్షన్స్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండల స్థాయి క్రీడా పోటీలు సెలక్షన్స్ స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జి.ఆర్.సి.కె. స్కూల్‌లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దకూరపాడు పాఠశాలప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం క్రీడాకారులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పల్నాడు ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఎదగాలని అంతేకాకుండా మంచి క్రమశిక్షణ ఏ క్రీడాకారుకైతే ఉంటుందో వారు అన్ని రంగాల్లో రాణిస్తారని ఆయన తెలియజేశారు. జి ఆర్ సి కె డైరెక్టర్ రాము మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగా దోహదపడతాయని అటువంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు, చివరగా పెదకూరపాడు నియోజకవర్గ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగరాజు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు అచ్చంపేట కోసూరు లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మేడం సాంబశివరావు వ్యాయామ ఉపాధ్యాయులు అరుణశ్రీ, ఎర్రాకులపూర్ణ,ఎం అజయ్, జిఆర్‌సికె పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రఫాని

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని కళ్యాణి సెంటర్, చౌత్రా సెంటర్, సత్య వేదమ్మ హాస్పిటల్ రోడ్డు, ఎన్నార్టీ సెంటర్ రోడ్డు నందు పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ల ఆవిష్కరణ



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు - 2024 గోడపత్రికలను గురువారం తుమ్మకోట జడ్పీ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్నాడు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జె.వి.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, భావితరాల శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలను జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తోందన్నారు. సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయిలో, అక్టోబర్ 1న మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో అక్టోబర్ 25న, రాష్ట్రస్థాయిలో నవంబర్ 9,10వ తేదీలలో నిర్వహిస్తామన్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నిర్వహించే ఈ పోటీ పరీక్షల్లో 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు పాల్గొనటానికి అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు మరిన్ని వివరాలకై పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా జన విజ్ఞాన వేదిక కార్యకర్తలను గాని సంప్రదించ వచ్చున్నారు. కార్యక్రమంలో కాసు శౌర్రెడ్డి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉద్యానవనం



**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** పట్టణంలోని 11వ వార్డు వెంగళ్ రెడ్డినగర్లో గతంలో ఏర్పాటుచేసిన (ఉద్యానవనం) పార్కు నిరుపయో గంగా మారింది. 1973లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి సుమారు రెండు ఎకరాలను ఈ పార్క్ కోసం కేటాయించారు. గత ప్రభుత్వంలో ఈ పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం జరిగింది. ఖాళీ స్థలాలు, పార్కులు లేక చాలాచోట్ల ప్రజల ఇబ్బంది పడుతూ ఉంటే.. ఉన్న ఉద్యానవనంలో చిన్న చిన్న మరమ్మత్తులకు నోచుకోక పిల్లలు, పెద్దలు చేరి వ్యాయామాలు చేసుకోవడానికి ఆహ్లాదంగా గడపడానికి అందుబాటులో ఉండాల్సిన పార్కు పిచ్చి మొక్కలకు నిలయమైంది. కాలనీవాసులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో వారాంతాల్లో, సెలవు దినాల్లో, ఆహ్లాదం అందించాల్సిన పార్కు నిరుపయోగంగా మారింది. కాలనీ వాసులందరికీ అనువైన ప్రదేశంలో ఉన్న ఈ పార్కు ప్రజలకు అందుబాటులోకి రాయక పోవడంతో ప్రజాధనం నిరుపయోగమైంది. ఇంకా ఎంత కాలం ఈ పార్కును నిరుపయోగంగా ఉంచుతారని కాలనీవాసులు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి, నిరుపయోగంగా ఉన్న పార్కును కాలనీ ప్రజల ఆహ్లాదం కోసం అందు బాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# బీజేపీ సేవా సప్తాహ కార్యక్రమంలో అన్నం శ్రీనివాస్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలోని ఏడవ వార్డు గవర్నమెంట్ స్కూల్ నందు జరిగిన భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహ కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు చిలకలూరిపేట సభ్యత్వ ప్రముఖ్ అన్నం శ్రీనివాసరావు హాజరై వారి తల్లి తిరుపతమ్మ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినారు అనంతరం గవర్నమెంట్ స్కూల్లోని విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజుని పురస్కరించుకొని జరుగుతున్న సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే సేవా కార్యక్రమాలులో భాగంగా స్కూల్ పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అదేవిధంగా విద్య కోసం గ్రామాల్లో ప్రాథమిక విద్యా కేంద్రాలను మరియు పట్టణాల్లో గవర్నమెంట్ విద్యా కేంద్రాలను పూర్తిస్థాయిలో నిధులు ఇచ్చి కేంద్రం తన వంతు పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వర రావు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్ ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంకాయలపాటి వంశీధర్, నాదెండ్ల మండల మైనారిటీ అధ్యక్షులు పఠాన్ నబీ ఖాన్, ఆఫీస్ సెక్రటరీ గుమ్మ బాలకృష్ణ, పట్టణ ఓబిసి అధ్యక్షులు కుప్పం కళ్యాణదుర్గారావు, క్రియాశీల సభ్యులు రాయుడు మరియు స్కూల్లోనే ఉపాధ్యాయులు సహెూపాధ్యాయులు అందరూ నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు.

## ఆట్యా-పాట్యా జూనియర్ నేషనల్ మీట్లో

### - వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 14-15 వ తేదిలలో కర్నూలు జిల్లా డి.యస్.ఏ స్టేడియంలో నిర్వహించిన అంతర్ జిల్లాల ఆట్యా-పాట్యా జూనియర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ మీట్లో పల్నాడు జిల్లా టీమ్ గొప్ప ప్రతిభ కనబరచి మొదటి స్థానం సాధించింది. పల్నాడు జిల్లా టీమ్ నుండి వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు మొత్తం ఐదుగ్గురు ప్రాతినిధ్యం వహించడం గొప్ప గర్వ కారణం అని కళాశాల ప్రిన్సిపాల్గారి నాగేశ్వరరావు తెలిపారు. బాలికల విభాగంలో పసుపులేటి తిరుపతమ్మ, కొత్త సరిత బాలుర విభాగంలో కాసా శ్రీనివాసరావు, ధనవరపు త్రినాద్, షేక్ ఆల్మాస్ లు గొప్ప ప్రతిభ కనబరచి నేషనల్ మీట్కు సెలక్ట్ అయిన పసుపులేటి తిరుపుతమ్మ, కాసా శ్రీనివాసరావు, షేక్ ఆల్మాన్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ రాయల శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్స్ పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావు, కాట్ల రామ కోటేశ్వరరావు కపిలవాయి రాజేంద్రప్రసాద్ మరియు ఫిజికల్ డైరక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

## రషీద్ హత్య కేసులో వాదించేందుకు వినుకొండకు విచ్చేసిన న్యాయవాది పొన్నవోలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో హత్యకు గురైన రషీద్ కేసులో వాదించేందుకు హైకోర్టు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వినుకొండ కోర్టులో హాజరయ్యారు. బాధ్యత కుటుంబానికి అండగా ఉంటామని వారికి న్యాయం జరిగేంత వరకు కోర్టులో పోరాడుతామని తెలిపిన ఆయన ఏ వన్ ఏ టు ముద్దాయిలుగా టిడిపికి చెందిన వారిని చేతగా కోర్టులో వాదించారు అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలను వెల్లడించారు.

# హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నందిగామ పంచాయతీ రామకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాల, కళాశాల వసతి గృహంలోని విద్యార్థులకు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజ శిబిరాన్ని ప్రారంభించారు.హిమబిందు హాస్పటల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ యుక్త వయసు వచ్చిన తర్వాత ఆడపిల్లల్లో అలసట, రక్తహీనత జ్వరము లాంటి సమస్యలు తలెత్తుతాయని నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు మక్కిన తేజస్విని మాట్లాడుతూ క్రమం తప్పకుండా రోజుకు రెండు సార్లు దంతాలను శుభ్రం చేసుకోవాలని, చిగుళ్ల నుండి రక్తం కారిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ను సంప్రదించాలని అన్నారు. అనంతరం వ్యక్తిగత సమస్యలు దంత సమస్యలు ఉన్న వారిని పరీక్షించి వారికి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ రత్నబాబు, కమిటీ సభ్యులు వెంకట్ సాంబయ్య, బాబు, బాల శౌరి, ఫౌండేషన్ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, హాస్పిటల్ పిఆర్ఓ శ్యామ్, ఫౌండేషన్ సభ్యులు రమేష్, పాఠశాల ఓఎన్ఎమ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల ప్రజాపాలనలో కోటి ఆశలు కొండంత భరోసా

- ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన
- జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అగాథంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ప్రయత్నం చేస్తూనే, సామాన్యులు, బాధితులకు ఉపశమనం కలిగించడానికి కూటమి ప్రభుత్వం తొలి 100 రోజుల్లో గట్టి ప్రయత్నం చేసిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో అనూహ్య రీతిలో గ్రాండ్ విక్టరీ కొట్టిన కూటమి సర్కార్.. తమ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తోందని వెల్లడించారు.

**ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన..**

100 రోజుల కాలం స్వల్ప వ్యవధే అయినా కొన్ని ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ఈ కొద్దిరోజుల్లోనే ఈ ప్రభుత్వం చేపట్టిందని బాలాజి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల పింఛన్లు రూ. వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే మొదటి నెలలోనే ఆ పింఛన్లను ఒకేసారి రూ.వెయ్యి పెంచి రూ. నాలుగు వేలు చేశారని, .దీంతో మూడు నెలల బకాయి కలిపి పేదలకు రూ. ఏడు వేలు ఒకేసారి ఇచ్చారని వెల్లడించారు. . ప్రభుత్వ ఉద్యోగులకు కూడా చాలాకాలం తర్వాత మొదటి తేదీనే జీతాలు అందడం మొద లైందని, వైసీపీ హయాంలో మొదటి రెండు వారాల్లో ఏ రోజున జీతం చేతికి వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన రెండో నెలలో కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునర్ ప్రారంభించడం సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు నింపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రతిష్ఠాత్మక అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు ఊపిరి పోయగలిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కావడానికి రూ. పన్నెండు వేల కోట్లు ఇవ్వడానికి కూడా కేంద్రం అంగీకరించిందన్నారు. ఉచిత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచారని వెల్లడించారు. విజయవాడ వరదల్లో ప్రభుత్వం బాధితులకు గట్టి ఆసరాగా నిలిచిందన్నారు. సంక్షోభాల్లో రెట్టింపు శక్తితో పనిచేసే చంద్రబాబు ఈ వరదల్లో సర్వం తానై పనిచేశారన్నారు. .100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందిందని పేర్కొన్నారు.

# జిల్లాలో 61 లెప్రసీ కేసులు నమోదు : డీఎంహెచ్ఓ విజయలక్ష్మి వెల్లడి

**లెప్రసీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేత**



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** గురువారం నేషనల్ లెప్రసీ ఇరాడికేషన్ ప్రోగ్రాం యాక్టివిటీస్ గురించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి సమీక్షించి నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఇప్పటివరకు మొత్తం 61 కుష్టు వ్యాధి కేసులు నమోదు అయినట్లు, చెప్పారు. ఈ కేసులలో స్త్రీలు 33 మంది, పురుషులు 25 మంది పిల్లలు ముగ్గురు ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు రిజిస్టర్ అయిన 61 లెప్రసీ కేసులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. దీంతోపాటు ఆ పేషెంట్లకు కావలసిన తగు వైద్య సేవలు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో సెక్టార్ వారీగా గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి కుష్టువ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందేటట్లు చూస్తున్నామని తెలియజేశారు. లిలెప్రసీ పేషెంట్లకు అంగవైకల్యము ఏర్పడకుండా ఖచ్చితమైన సర్వేతో వీలైనంత వరకు మొదటి దశలోనే పేషెంట్లను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ సమీక్షలో జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ .డాక్టర్. బి.లక్ష్మానాయక్, టిహెచ్ వార్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. సోమల నాయక్, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ డి. రాజా ప్రదీప్ జయకర్, జే.మురళీకృష్ణ పారామెడికల్ ఆఫీసర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ జె..బసవయ్య, డి.జోసెఫ్, కె.సాంబశివరావు, జె.శ్యామ్, ఎస్ డి.హుస్సేన్, జి.రామచంద్ర రావు, ఎన్.నాగమల్లేశ్వరరావు, ఎన్. మురళీకృష్ణ, డి.దేవదాస్, మాజేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గాంధీ స్ఫూర్తితో స్వచ్ఛతను పాటిద్దాం

**గుంటూరు కమిషనర్ శ్రీనివాసులు పిలుపు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



జాతిపిత మాహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించడం ద్వారా స్వచ్ఛ గుంటూరు సాధించుకోవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛత హి సేవాలో భాగంగా కమిషనర్, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలకు సైకిల్‌ని వినియోగించి, జిఎంసి కార్యాలయం దగ్గర మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జిటి రోడ్‌ను అధికారులు, ప్రజారోగ్య కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత స్వచ్ఛతతో పాటు, పరిసరాల స్వచ్ఛతను పాటించడం ద్వార స్వచ్ఛ గుంటూరు సాధించుకోవచ్చున్నారు. స్వచ్ఛత హి సేవాలో భాగంగా గురువారం ఉదయం అధికారులు, సిబ్బంది, వార్డ్ సచివాలయ కార్యదర్శులు తమ రోజు వారీ విధులకు సైకిల్‌ని వినియోగించారన్నారు. సైకిల్ వినియోగం ద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గటమే కాకుండా, శారీరక ఆరోగ్యం కూడా దక్కుతుందన్నారు. కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్. శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, ఎస్ఈ శ్యాం సుందర్, ఎంహెచ్ఓలు మధుసూదన్, రామారావు, మేనేజర్ ప్రసాద్, జిఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రయాథ్లాన్ ప్లేయర్‌కు తులసి ధర్మచరణ్ వితరణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు నగరానికి చెందిన వీసం వెంకట నాగసాయి (అండర్ -13) ట్రయాథ్లాన్ ప్లేయర్ కు వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ 10,000 రూపాయల ఆర్థికసాయాన్ని గురువారం వేద సీడ్స్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ ట్రయాథ్లాన్ అనేది ఈత, సైక్లింగ్, పరుగు పందాలను మిళితం చేసే బహుళ-క్రమశిక్షణ కలిగిన క్రీడ అని, విరామం లేకుండా వరుసగా రేసులను నిర్వహిస్తారని, అథ్లెట్ల ఓర్పు, బలం, బహుముఖ ప్రజ్ఞను పరీక్షించడానికి ప్రసిద్ధి చెందిన ఈ క్రీడను ఎంచుకొని స్టేట్ లెవర్ లో వెంకట నాగసాయి రెండుసార్లు గోల్డ్ మెడల్ సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో అక్టోబర్ 9వ తేదీ నుండి 13వ తేదీవరకు ఈజిప్ట్ లో జరిగే పోటీలలో వెంకట నాగసాయి మన దేశం తరపున పాల్గొనటం గుంటూరు జిల్లా వాసులకు గర్వకారణం అని అన్నారు. ఇలాంటి ప్రతిభ గల వారిని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే దేశానికి ప్రపంచవ్యాప్తంగా మంచి పేరును, ఒలింపిక్స్ లో వారి సత్తాను నిరూపించుకొని గోల్డ్ మెడల్ ను సాధిస్తారని తెలిపారు. మోడరన్ పెన్టల్తాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ నుంచి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ధర్మచరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేయర్ తల్లి వీశం శ్రీలక్ష్మీ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నసీర్ చొరవతో వరద బాధితులకు రూ.10.25 లక్షలు అందజేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గురువారం ఉండవల్లిలో ముఖ్యమంత్రినివాసంలో మంత్రి నారా లోకేష్ కు వరద బాధితుల సహాయానికి చెక్కులను గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్. అందజేశారు. వరద బాధితుల కోసం మేము సైతం అంటూ గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ తన ఒక నెల జీతాన్ని రూ.1.75 లక్షలు విజయవాడ వరద బాధితుల కోసం అందజేశారు అలాగే తన నేపథ్యంలో నార్త్ ఈస్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు 5 లక్షలు, యూపీ ఎంపీ లారీ అసోసియేషన్ 2 లక్షలు, కార్స్ డీలర్స్ అసోసియేషన్ 1.5 లక్షల మొత్తం 10.25 లక్షల చెక్కులను సీఎం సహాయ నిధికి అందజేశారు. . ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్ , ఏడుకొండలు, ఇలియాజ్, చంద్రబాబు, నక్కల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెళ్లపాడులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో మూడోరోజు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు సైడ్ కాలలో పూడికలు తీసివేయడం, శానిటేషన్ చేయించడం జరిగిందని ఈవోపీఆర్డి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసు కోవడం జరిగిందని అన్నారు. గ్రామాలలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ముక్కెళ్ళపాడు గ్రామంలో పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించి స్వచ్ఛత హి సేవ కార్యక్రమమునకు సంబంధించిన నినాదాలను విద్యార్థులచే పలికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నూతన మున్సిపల్ కమిషనర్‌గా పి.శ్రీహరిబాబు బాధ్యతలు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా పి.శ్రీహరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కదిరి మున్సిపాలిటీ, అనంతపురం జిల్లాలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తూ చిలకలూరి పేటకు బదిలీ అయ్యారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా ఇప్పటివరకు పనిచేసిన చుక్కల గోవిందరావు మాతృశాఖ అయినా సచివాలయానికి బదిలీ అయ్యారు. నూతన మున్సిపల్ కమిషన్ శ్రీహరిబాబు ను చిలకలూరిపేట మున్సిపల్ డి.ఈ రమణ, ఏ.ఈ లు, మున్సిపల్ మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం పుష్పాలంకరణ వేడుకల్లో వైసీపీ మాజీ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని దాసరపల్లి కృష్ణ రెడ్డి, రుక్మిణి దేవి కుమార్తె తేజస్విని పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి తేజస్విని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రొంపిచర్ల మండలం కన్వీనర్ గుడిపాడు శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవి, గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుసా కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన నాయకులు జిలానీ..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ సమన్వయ కర్త బుసా రామాంజనేయులు నాయనమ్మ పెద్దకర్మ కారంపూడి మండలంలోని పేటసన్నగండ్ల గ్రామంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని, జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకమరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ కాసిం సైదా , అధికార ప్రతినిధి షేక్ ఆర్ధుఫ్ , రొంపిచర్ల మండల అధ్యక్షులు అచ్చుల సాంబశివరావు , తెడ్లా వెంకటేశ్వర్లు, పసుమర్తి మనీ జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబరు, నక్కాగోపి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన




**తెనాలిరూరల్,మేజర్ న్యూస్:** స్వచ్ఛత హి సేవ ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సెంట్రల్ బోర్డు రీజనల్ కార్యాలయం గుంటూరు ఆధ్వర్యంలో గురువారం రూరల్ మండలం లోని కోపల్లె,గుడివాడ, అంగలకుదురు,కొలకలూరు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు,జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రత,మొక్కలు పెంపకం,పర్యావరణాన్ని పరిరక్షించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ మేరకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా 'పోషణ మహా' కార్యక్రమం




**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు ఏటుకూరు, బుడంపాడు గ్రామాల్లో ని ఉన్నత పాఠశాలల్లో పోషణ మహా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు రక్తహీనత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం సైకిల్ ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. జ్యోతి, కార్యకర్తలు రోజా రాణి, అనూష, లక్ష్మీ సవిత, శేషమ్మ, రాధిక, చిలకమ్మ, అంజలి, రమాదేవి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాత్రి 11 గంటలకు దుకాణాలు మూసివేయాలి: సిఐ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** రాత్రి 11 గంటలకు అన్ని హెూ టల్స్, బార్ అండ్ రెస్టారెంట్స్ మూసి వేయాలని కొత్తపేట స్టేషన్ సీఐ వీరయ్య ఆదేశించారు. గుం టూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని హెూటల్స్, బిర్యానీ, రెస్టారెంట్ యాజమానులతో సీఐ గురువారం సమావేశం నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నిబంధనల మేరకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి హెూటల్ బార్ అండ్ రెస్టారెంట్ లలో పక్కగా సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సీఐ వెల్లడించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సీఐ ఈ సందర్భంగా కోరారు.

## ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీయింగ్ కమిటీ ఏర్పాటు:



**తెనాలి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కన్వీయింగ్ కమిటీ నూతనం గా ఏర్పాటయింది. స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గురువారం సాయంత్రం జరిగిన సమావేశం లో కమిటీని ఎంపికచేశారు. సమావేశానికి ఫెడరేషన్ నాయకులు ఎస్.ఎస్. జహీర్ అధ్యక్షతన వహించారు. జిల్లా కన్వీనర్ గా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, గుంటూరు ఈస్ట్ కో కన్వీనర్లు గా పి. సాయి కుమార్, వరదల మహేష్ గుంటూరు వెస్ట్ కో కన్వీనర్లు గా అజయ్ ఇండియన్, వేముల రాజేష్, తెనాలి కో కన్వీనర్ గా ఎమ్. శ్రీకాంత్, పొన్నూరు కో కన్వీనర్లు గా అత్తోట సంజయ్, కె.కృష్ణ, మంగళగిరి కో కన్వీనర్ గా చింతా మణి కుమార్, తాడికొండ కో కన్వీనర్లు గా ఎన్. జె.శామ్యూల్, సయ్యద్ కరిముల్లా, పత్తిపాడు కె. పుల్లారావు లు ఎంపికయ్యారు. త్వరలో ఫెడరేషన్ జిల్లా మహాసభ జరగనుందని నూతనం గా కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన రత్నాకర్ తెలిపారు. పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాలకొండయ్య కాలనీ ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో 19వ గణపతి మహోత్సవములు



**గుంటూరు,మేజర్ న్యూస్ :** బత్తిని శ్రీనివాసరావు ఎక్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ (జిఎంసి) మాట్లాడుతూ గుంటూరు డొంక రోడ్డు లోని మాల కొండయ్య కాలనీ ఫ్రెండ్స్ సర్కిల్ వారు గత 19 సంవత్సరాలుగా గొప్పగా స్వామివారి ఉత్సవాలు జరుపుతూ ఉన్నారని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ గణేష్ ఉత్సవాలు జరపటం చాలా సంతోష కరమైన విషయమని కమిటీ వారి ఆహ్వానం మేరకు ఈరోజు అన్నదాన కార్యక్రమానికి రావడం జరిగిందని దాదాపు 5వేల మందికి అన్నదానం చేస్తున్న కమిటీ వారిని అభినందిస్తున్నానని, ఇలాగే ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు జరపాలని కమిటీ వారిని కోరుచున్నానని తెలిపారు. కమిటీ వారు మాట్లాడుతూ మాకు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం సహకరిస్తున్న బత్తిని శ్రీనివాసరావు ఎక్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ (జిఎంసి) అలాగే కొంతమంది దాతలు సహకరిస్తున్నారని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూనామని, విగ్రహ దాతలు హనుమంతు శ్రీతన్, జశ్విత, లడ్డు దాతలు భీమనబోయిన లక్ష్మయ్య, లక్ష్మి, అన్నదానం కొంపల్లి గోపాల్ అండ్ ఫ్రెండ్ సర్కిల్, ఈ కార్యక్రమంలో భాగంగా మేము గొప్ప అన్నదానం నిర్వహించడం జరుగుతోందని శనివారం సాయంత్రం 7 గంటలకు స్వామివారి వద్ద నిత్యం పూజించబడ్డ స్వామివారి లడ్డుని వేలం పాట అనంతరం సాయంత్రం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొని సహకరించవలసిందిగా కోరుచున్నానము కమిటీ వారు తెలిపారు. మాలకొండయ్య కాలనీ ఫ్రెండ్స్ సర్కిల్ ఇంద్రకంటి నాగరాజు, భీమనబోయిన శ్రీనివాస్, చరక తేజ, కొంపల్లి నాగరాజు మరియు సురేష్, బాజీ, పండు, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఉండవల్లి శ్రీదేవి సాయం..



**గుంటూరు మెడికల్** వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన తెలుగువారు బాధితులను ఆదుకునేందుకు తమ వంతు చేయూతనిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పలువురు విరాళాల చెక్కులను అందజేశారు. దాతలకు సీఎం అభినందనలు తెలిపారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసి విరాళాలు అందించిన వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి గురువారం రోజు ఏడు లక్షల రూపాయిల చెక్కుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి అందజేశారు ఈ వరదలు విజయవాడలో కొన్ని ప్రాంతాలని అతలాకుతలం చేశాయని అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పగలు రాత్రి శ్రమిస్తూ పెద్ద ఆపదనుండి విజయవాడ ప్రజల్ని కాపాడారని , ఇంతమంది దాతలు స్పందిస్తున్నారు అంటే అది చంద్రబాబు నాయుడు కృషి అని ఆమె తెలియజేశారు

## గుంటూరులో పేదలకు మంచి వసతులతో గృహాలను మంజూరు చేయండి

### గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథిని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో పేదలకు మంచి వసతులతో గృహాలను మంజూరు చేయాలని, అదేవిధంగా నియోజకవర్గంలో వెనుకబడిన మేదర,రజకులకు మరియు పీకల వాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి విజ్ఞప్తి చేశారు. గురువారం గుంటూరు పర్యటనకు వచ్చిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నివాసంలో తేనీటి విందుకు హాజరయ్యారు. మంత్రి పార్థసారధికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి దృష్టికి నియోజకవర్గంలో పేదలు ఎదురుకుంటున్న సమస్యల్ని ఎమ్మెల్యే తీసుకుని వెళ్లారు. వాటిలో ప్రధానంగా... ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గం లో అనేక డివిజన్లో పర్యటించినప్పుడు అనేక మంది పేదలు తమకు ఉండటానికి ఇళ్ళు లేవని ఆవేదన వ్యక్తం చేశారని మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానంగా సీతమ్మ కాలనీలో 43 చెంచు కుటుంబాలు మరియు వెంకటరమణ కాలనీలో మేదర, రజక కుటుంబాలు 15 వరకు ఉన్నాయని వీరికి సొంత గృహాలు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. నల్లచెరువు 18 నుండి 25 లైన్లు మరియు నంబూరు సుభాని కాలనీలో సుమారు 110 మేదర కుటుంబాలు చుట్టుగుంట మరియు పీకలవాగు పరిసరాలలో 60 కుటుంబాలకు సొంత గృహాలు లేవు.కొన్ని కుటుంబాలు పీకల వాగు కట్టమీద మరియు డ్రైనేజీ కాలువల మీద ఇళ్ళు నిర్మించుకొని ఉంటున్నారు. దీని వలన వర్షాకాలంలో వీరి ఇల్లు ముంపునకు గురై, రోగాలు ప్రబలి అనారోగ్యానికి గురై, మహిళలు, పిల్లలు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని, కొన్నిసార్లు ప్రమాదవశాత్తు పీకల వాగులో పిల్లలు కొట్టుకుపోయిన ఘటన కూడా ఉన్నదని, వీరందరికీ అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు.ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఇచ్చిన ప్రతిపాదనలకు మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందించారు.

## గుంటూరు ఈస్ట్ డిఎస్పీగా అబ్దుల్ అజీజ్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జ ఈస్ట్ డిఎస్పి గా షేక్ అబ్దుల్ అజీజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాదారణ బదిలీల్లో బాగంగా గుంతకల్ రైల్వే డిఎస్పి గా విధులు నిర్వహిస్తూ బదిలీపై గుంటూరు జిల్లాకు నూతన ఈస్ట్ డి ఎస్ పిగా షేక్ అబ్దుల్ అజీజ్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా పలువురు అధికారులు సిబ్బంది అజీజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన అభినందలు తెలిపారు.

## ఎంఎల్సి గా ఆలపాటికి అవకాశం



**తెనాలి టౌన్ న్యూస్:** కృష్ణ గుంటూరు. జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్సి అభ్యర్థిగా. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్, కి అవకాశం. లభించింది. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంటూరు కృష్ణ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా. ఆలపాటి రాజా పోటీ చేయుచున్నారు. స్థానిక ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. తాను మొదటినుంచి పార్టీ నియమావళికి కట్టుబడి ఉన్నానని పార్టీ ఆదేశాల ప్రకారం ఏ బాధ్యతలైన చేయటానికి ముందు వరుసలో ఉంటానని, పార్టీకి కార్యకర్తలే పునాది లాంటి వారిని వారికోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం నేటికీ వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్నదని ఈ. సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని వర్గాలకు న్యాయం చేశారని మంచి. పాలకుడు ఎలా ఉండాలో ఆయన నిరూపించారని, భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ పేద వర్గాలు కార్మికుల. పక్షాన నిలబడుతుందని. ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనను ప్రజలు ఇంకా మరిచిపోలేదని వారికి భవిష్యత్తులో అవకాశం లేకుండా చేయాలని, ఎంతో ఘన చరిత్ర కలిగిన తెనాలిలో తాను ఒక పర్యాయం శాసనసభ్యుడిగా పని చేశానని అది చాలా. అదృష్టంగా భావిస్తానని ఆయన పేర్కొన్నారు. తెనాలి ప్రాంతం చాలా చైతన్యవంతమైన ప్రాంతమని, ఇంతవరకు జరిగిన ఎన్నికలలో ఏ అభ్యర్థికి రానటువంటి మెజారిటీ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కి రావడం జరిగిందని దీని వెనుక తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి ఎంతగానో ఉన్నదని అందుకు నేను వారికి రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.